పేదల పార్టీ వైసీపీ : జూపూడి ప్రభాకరరావు

విశాలాంధ్ర - శింగరాయకొండ : పేదలపార్టీ వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ అని ఎస్‌సిసెల్ రాష్ట్ర అధ్యక్షులు జూపూడి ప్రభాకరరావు పేర్కొన్నారు. స్తానిక శివరామిరెడ్డి ఆసుపత్రిలో విలేకరుల సమావేశం నిర్వహించిన ఆయన రాష్ట్రంలో 32లక్షల ఇళ్ళు నిర్మించి పేదలకు ఇస్తుంటే ప్రతిపక్షాలు లేనిపోని విమర్శలు చేస్తున్నాయన్నారు. మోడల్ కాలనీలుగా తీర్చిదిద్దుతున్నారన్నారు. అంబేద్కర్ రాజ్యాంగానికి అనుగుణంగా పనిచేస్తున్నామన్నారు. చేయగలిగారు. తెలుగుదేశం పార్టీ ఇరుకుసందుల్లో సభలు పెట్టి మనుషుల్ని చంపేస్తున్నారంటూ ఆయన విమర్శించారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర వైద్యవిభాగం అధ్యక్షులు అశోక్ కుమార్‌రెడ్డి, కమ్మ కార్పోరేషన్ డైరక్టర్ అరుణ, బిసి నాయకులు పుట్టావెంకట్రావు, దేవస్థానం చైర్మన్ పామర్తి మాధవరావు, యనమలమాధవి, వివిధ మండలాల నాయకులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర
ప్రకాశం, బాపట్ల జిల్లాలు

ప్రభుత్వ వైద్యశాలలో డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ ఆకస్మిక తనిఖీ

విశాలాంధ్ర-కంభం : ప్రభుత్వ వైద్యశాలను శనివారం డిస్ట్రిక్ కోఆర్డినేటర్ ఎస్.ఎస్ మూర్తి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కంభం ఆసుపత్రిని పరిసర ప్రాంతాలను పరిశీలించారు. తర్వాత అక్కడ ఉన్న సమస్యలను స్థానిక ఉద్యోగులతో అడిగి తెలుసుకున్నారు. పిల్లల డాక్టర్ కావాలని సూపరిడెంట్ డాక్టర్ శివనాయక్ అడిగారు. డిస్ట్రిక్ కో ఆర్డినెటర్ స్పందించి ఉన్నత అధికారులతో మాట్లాడి పిల్లల డాక్టర్‌ను ఎర్పాటు చేస్తాను అన్నారు. ఆసుపత్రికి వస్తున్న రోగులకు ఏవైనా సమస్యలు ఉన్నాయా అని వారిని పలకరించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత వైద్యశాఖ అధికారులు పాల్గొన్నారు.

అన్ని వర్గాలకు అండ 'విశాలాంధ్ర'
- ఎంపీపీ నలమలుపు అంజమ్మ కృష్ణారెడ్డి

విశాలాంధ్ర-నాగులుప్పలపాడు : కార్మిక, కర్షక, బడుగు బలహీన వర్గాలకు అండ 'విశాలాంధ్ర' దినపత్రిక ఉంటుందని ఎంపీపీ నలమలుపు అంజమ్మ- కృష్ణారెడ్డి పేర్కొన్నారు. స్థానిక ఎంపీపీ కార్యాలయం నందు ఎంపీపీ నలమలుపు అంజమ్మ- కృష్ణారెడ్డి చేతుల మీదగా 2023 సంవత్సర 'విశాలాంధ్ర' క్యాలెండర్‌ను శనివారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు పొద పవన్, మున్నంగి వెంకట్రావు, వైసీపీ సీనియర్ నాయకులు పొలినేని కోటేశ్వరరావు, మద్దిసాని నాగేశ్వరరావు, గండు వెంకట్రావు, గండు హరిబాబు, రాజేంద్రప్రసాద్, గుడివాడ ప్రసన్న, కాకుమాను రవి, మద్దిసాని సురేంద్ర, నాగరేణు, పురం అంజనేయులు, స్థానిక 'విశాలాంధ్ర' విలేకరి విజయ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రణాళికాబద్ధ కృషితోనే లక్ష్యాన్ని చేరుకోగలం
కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్

విశాలాంధ్ర-ఒంగోలు టౌన్ : ప్రణాళికాబద్ధ కృషితోనే లక్ష్యాన్ని చేరుకోగలమని జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ చెప్పారు. ఈ దిశగా ఇప్పటి నుంచే దృష్టి పెట్టాలని ఆయన సూచించారు. ప్రతి శనివారం నిర్వహిస్తున్న కాఫీ విత్ కలెక్టర్ కార్యక్రమంలో భాగంగా ఒంగోలు ప్రభుత్వ జూనియర్ కాలేజీ విద్యార్థులతో ఆయన క్యాంపు కార్యాలయంలో ముచ్చటించారు. వారి అభిరుచులు, ఆశయాలు, కుటుంబ నేపథ్యాన్ని అడిగి తెలుసుకున్నారు. చిన్ననాటి నుంచే సమాజంపై అవగాహన పెంచుకోవాలని కలెక్టర్ చెప్పారు. లక్ష్య సాధనకు పేదరికాన్ని అడ్డుగా భావించవద్దని అన్నారు. ఉన్నత లక్ష్యాలను చేరుకోవడానికి నిరంతర కృషి అవసరమని వారికి వివరించారు. ఈ విషయాలలో అవగాహన కల్పించడానికే విద్యార్థులకు కెరీర్ గైడెన్స్ క్లాసులను ప్రవేశ పెట్టామన్నారు. స్పష్టమైన లక్ష్యాన్ని ఏర్పరచుకొని, ఈ దిశగా అందుబాటులో ఉన్న సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో ఇంటర్మీడియట్ ఆర్.ఐ.ఓ. సైమన్ విక్టర్, ప్రిన్సిపాల్ ఆర్.వెం కటరావు, ఇంగ్లీష్ లెక్చరర్ మరియు కెరీర్ గైడెన్స్ కో-ఆర్డినేటర్ సురేష్, సివిక్స్ లెక్చరర్ పి. మాధవరావు, ఫిజిక్స్ లెక్చరర్ మాధ వీ లక్ష్మి, పి.డి. దేవిడ్ రాజు పాల్గొన్నారు.

పరీక్ష నిర్వహణలో లోపాలు తలెత్తకుండా పర్యవేక్షించాలి

ఏ.పి.పి.ఎస్.సి. పరీక్ష నిర్వహణలో ఎలాంటి లోపాలు తలెత్తకుండా పర్యవేక్షించాలని జిల్లా కలెక్టర్ ఏ.ఎస్. దినేష్ కుమార్ ఆదేశించారు. ఈ నెల 8వ తేదీన గ్రూప్-1 సర్వీసులకు స్క్రీనింగ్ పరీక్ష జరుగనున్న ఒంగోలు నగరంలోని ఏ.కె.వి.కె. కాలేజీని శనివారం ఆయన సందర్శించి పరీక్షల నిర్వహణ ఏర్పాట్లను పరిశీలించారు. ఏ.పి.పి.ఎస్.సి. జారీ చేసిన మార్గదర్శకాలను అమలు చేయడంలో ఏమాత్రం నిర్లక్ష్యం వహించినా కఠిన చర్యలు తప్పవని అధికారులను ఆయన హెచ్చరించారు. స్మార్ట్ వాచీలు, సెల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ పరికరాలు వేటినీ పరీక్షా కేంద్రంలోకి తీసుకువెళ్లకుండా అభ్యర్థులను క్షుణ్ణంగా తనిఖీ చేశాకే అనుమతించాలని స్పష్టం చేశారు. సీట్ల కేటాయింపు, పరీక్షా పత్రాల పంపిణీ, పరీక్ష పూర్తయ్యాక వాటి బండ్లింగ్, సీలు విషయాలలో అప్రమత్తంగా వ్యవహరించాలని ఆయన చెప్పారు. దివ్యాంగులకు అవసరమైన అన్ని సదుపాయాలను పరీక్షా కేంద్రంలో సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. పరీక్షా కేంద్రం పరిసరాలలో 144 సెక్షను అమలు చేసి పటిష్ఠ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. పరీక్షా కేంద్రంలోని సి.సి. కెమెరాల పనితీరును ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెంట డి.ఆర్.ఓ. బి. చిన ఓబులేసు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ లక్ష్మీ నరసింహం, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వరరావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

ఆరవీటి ఫౌండేషన్ ఆధ్వర్యంలో కంటి పరీక్షలు

విశాలాంధ్ర-అర్థవీడు : స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం నంద్యాలకు చెందిన శాంతిరాం ఆస్పత్రి వైద్యులు కంటి పరీక్షలు ఉచితంగా నిర్వహించారు. ఈ సేవ కార్యక్రమాన్ని ఆరవీటి చారిటబుల్ ట్రస్ట్, కీర్తిశేషులు కొత్త వెంకటేశ్వర్లు ధర్మ పత్ని ఆదిలక్ష్మమ్మ చారిటబుల్ ట్రస్ట్, అమరావతి ఎలక్ట్రానిక్ ప్రింట్ మీడియా, మాస శివరాత్రి కళ్యాణోత్సవ బృందం ఆధ్వర్యంలో నిర్వహించారు. వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ వైస్ ప్రెసిడెంట్ కొత్త వెంకట అయ్యప్పశెట్టి చిరంజీవి గుప్త, బిజెపి రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ జీవి రమణారావు ప్రారంభించారు. వంద మందికి పైగా కంటి పరీక్షలు నిర్వహించారు. 30 మందికి వెంటనే ఆపరేషన్‌లు అవసరమని తెలిపారు.

ఓటమి భయంతోనే జీవో 1

- ప్రజాస్వామ్య హక్కులను కాలరాస్తున్న రాష్ట్ర ప్రభుత్వం
- జీవోకి వ్యతిరేకంగా వామపక్షాల ర్యాలీ
- జీవో ప్రతుల దగ్ధం

ఒంగోలులో ర్యాలీ చేస్తున్న వామపక్ష నాయకులు

జీఓ ప్రతులను దహనం చేస్తున్న వామపక్ష నాయకులు

మార్కాపురం టౌన్

కనిగిరి

పామూరు

మద్దిపాడు

త్రిపురాంతకం

విశాలాంధ్ర-ఒంగోలు : ఓటమి భయంతోనే ముఖ్యమంత్రి వైఎస్ జగన్ తమ ప్రభుత్వంపై ప్రజల నుండి వస్తున్న వ్యతిరేకతను కప్పిపుచ్చు కునేందుకే జీవో నెంబర్ 1ని తీసుకువచ్చారని వామపక్ష పార్టీల నాయకులు ధ్వజమెత్తారు. జీవో నెంబర్ ఒకటికి వ్యతిరేకంగా స్థానిక మల్లయ్య లింగం భవనం నుండి కలెక్టరేట్ వరకు వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ శనివారం నిర్వహించారు. అనంతరం జిబిఎం నెంబర్ 1 ప్రతులను దగ్ధం చేశారు. సిపిఐ జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ మాట్లాడుతూ జీవో నెంబర్ ఒకటి ద్వారా రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రఎంలో ప్రజాస్వామ్యక హక్కులను కాద రాస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వంపై ప్రజలలో రోజురోజుకు పెరుగుతున్న వ్యతిరేకతను కప్పి పుచ్చుకునేందుకు ప్రయత్నిస్తుందన్నారు. ప్రజా పోరాటాలను, ఉద్యమాలను పోలీసు ద్వారా అనగ దొక్కెందుకు చూస్తుందన్నారు. ప్రశ్నించకుండా ప్రజల గొంతు నొక్కుతుంది అన్నారు. ప్రజా హక్కులను బలవంతంగా నిర్వీర్యం చేసేందుకే జీవో నెంబర్ ఒకటిని రాష్ట్ర ప్రభుత్వం అమలు లోకి తెచ్చిందన్నారు. కందుకూరు, గుంటూ రులలో జరిగిన ఘటనలను ఆధారం చేసుకుని బ్రిటిష్ కాలం నాటివి చట్టాలను తెచ్చి రాష్ట్ర ప్రభుత్వం ప్రజలను మరింత బానిసలుగా మార్చేందుకు ప్రయత్నిస్తుందని దుయ్యబట్టారు. ఒక ఘటన ఆధారంగా ఇటువంటి జీవోలు తీసుకువచ్చి ప్రజా హక్కులను కాలరాయాలని ప్రయత్నించటం దుర్మార్గ మన్నారు. జీవోను వెంటనే ఉపసంహరించు కోకపోతే తగిన మూల్యం చెల్లించక తప్పదన్నారు. సిపిఎం జిల్లా కార్యదర్శి హనీఫ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నిరంకుశ పాలన నియంతల పాలన సాగించేందుకు ఇటువంటి చెత్త జీవోలను తెస్తుందన్నారు. జీవో నెంబర్ ఒకటిని వెంటనే ఉపసంహరించు కోవాలని డిమాండ్ ఒకవైపు అన్ని రాజకీయ పార్టీలకు ఈ జీవో వర్తిస్తుందని ప్రభుత్వ సలహాదారులు సజ్జల రామకృష్ణారెడ్డి ప్రకటిస్తుంటే మరోపక్క రాష్ట్ర మంత్రి ఆదిమూలపు సురేష్ శుక్రవారం లో రోడ్లపై భారీ ర్యాలీ నిర్వహించి ప్రారంభోత్సవాలు అధికార పార్టీకి ఈ జీవోలు వర్తించవా అని కేవలం ప్రతిపక్షాల కార్యక్రమాలను ఈ జీవోను తెచ్చారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సిపిఐ ఎంఎల్ జిల్లా కార్యదర్శి డివియన్ స్వామి మాట్లాడుతూ రాజ్యాంగం ప్రజలకు కల్పించిన స్వేచ్ఛ హక్కుకు భంగం వాటిల్లేలా జగన్ ప్రభుత్వం తెచ్చిన జీవో నెంబర్ ఒకటి ఉందన్నారు. సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి సాగర్ మాట్లాడుతూ మూడున్నర సంవత్సరాల జగన్ పాలనలో ప్రజలలో వస్తున్న అసంతృప్తులను కప్పి పుచ్చుకునేందుకు జీవోలను జగన్ తెచ్చారన్నారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఆర్ వెంకట్రావు, ఒంగోలు నగర కార్యదర్శి పివిఆర్ చౌదరి, జిల్లా నాయకులు ఆర్ రామకృష్ణ, ఎం విజయ, సిపిఎం రాష్ట్ర నాయకులు జాల అంజయ్య, ఎం రమేష్, సిపిఐ ఎంఎల్ నాయకురాలు లలిత కుమారి, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ నాయకులు ఆర్ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-మార్కాపురం టౌన్ : జీవో నెంబర్ ఒకటిని రద్దు చేయాలంటూ వామపక్షాల ఆధ్వర్యంలో శనివారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ పార్టీ నియోజకవర్గ నాయకులు అందె నాసరయ్య మాట్లాడుతూ ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జీవో నెంబర్ ఒకటి ప్రజల హక్కులు హరించేలా ఉందని అన్నారు. నిరసనలు, ధర్నాలు, బహిరంగ సభలు, ర్యాలీలు నిర్వహించ కూడదని జీవో నెంబర్1లో ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ పట్టణ కార్యదర్శి చిత్తారి పెద్దన్న, ఏఐటీయూసీ నాయకులు ఎస్.కె కాసిం, నాయకులు దుప్పట్ల కాశయ్య, దుద్దుకూరు అల్లూరయ్య, గంజాయి అల్లూరయ్య, సిపిఎం నాయకులు డీకేఎం రఫీ, డి సోమయ్య ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

విశాలాంధ్ర-పామూరు : సభలు, సమా వేశాలు నిర్వహించకుండా ప్రభుత్వం కుట్రపూరి తముగా విడుదల చేసిన జీవో నెంబర్ ఒకటిని విరమించుకోవాలని డిమాండ్ చేస్తూ సిపిఐ, సిపిఎం ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం స్థానిక మమ్మీ డాడీ సెంటర్లో ధర్నా నిర్వహించారు. జీవో నెంబర్ ఒకటి ప్రతులను దగ్ధం చేసి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ఎస్‌డి మౌలాలి, నియోజకవర్గ సహాయ కార్యదర్శి వజ్రాల సుబ్బారావు, మండల సిపిఐ కార్యదర్శి పోతల ప్రభాకర్, సహాయ కార్యదర్శులు రాగిపాటి సూరిబాబు, పాలపర్తి మస్తాన్‌రావు, సిపిఐ నాయకులు ప్రసాదు, అబ్బిశెట్టి, ఇర్రి వెంకట్‌రెడ్డి, మాలకొండయ్య మహేష్, సిపిఎం నాయకులు కొమ్మలపాటి మాల్యాద్రి, శంకర్ పాల్గొన్నారు.

విశాలాంధ్ర-మద్దిపాడు : రోడ్లపై సభలు, ప్రజాప్రదర్శనలు నిషేధిస్తూ వైసిపి ప్రభుత్వం తెచ్చిన నల్ల చట్టాలను వెంటనే ఉపసంహరించుకోవాలని సిపిఐ జిల్లా సీనియర్ నాయకులు ఉప్పుటూరి ప్రకాష్ రావు డిమాండ్ చేశారు. స్థానిక బస్టాండ్ సెంటర్లో వామపక్ష పార్టీల నాయకులు నల్ల చట్టాలకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ నిరసన తెలియజేయడం జరిగింది. ఉప్పుటూరు ప్రకాష్ రావు మాట్లాడుతూ జగన్ ప్రభుత్వం ప్రజా ప్రదర్శనలు సభలపై నిషేధం విధిస్తూ ఇప్పటికే సెక్షన్ 34 సెక్షన్ 30 పోలీస్ శాఖను విస్తృతంగా ఉపయోగిస్తున్నారు. సిఐటీయు జిల్లా కార్యదర్శి కాలం సుబ్బారావు మాట్లాడుతూ ఈస్ట్ ఇండియా కంపెనీ తర్వాత వచ్చిన నూతన బ్రిటీష్ ప్రభుత్వం 1857లో సిపాయిల తిరుగుబాటు రాజులు రంగప్పల ఉద్యమాలు తిరుగుబాటులను అణిచివేసేందుకు 1861 బ్రిటీష్ ప్రభుత్వంలో చట్టాన్ని అమలు చేయడం జరిగిందని అన్నారు. జనవిజ్ఞాన వేదిక మండల అధ్యక్షులు కనపర్తి సుబ్బారావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి నల్ల చట్టాలను అమలు చేస్తూ ప్రతిపక్షాల నాయకులను అణిచివేయాలనే త్వరలో నిరంకుశ రాక్షస తత్వం అయినటువంటి పాలన కొనసాగిస్తున్నారని ఆయన అన్నారు. అనంతరం వామపక్ష పార్టీ నాయకులు జీవో నెంబర్1 పత్రాలను తగలబెట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు తొట్టెంపూడి వెంకట శేషయ్య, పావులూరి అంజయ్య, గోపి, వెంకటేశ్వర్లు సిపిఎం నాయకులు ఉబ్బా ఆదిలక్ష్మి, ఉబ్బ వెంకటేశ్వర్లు కాకుమాను సుబ్బారావు, సిపిఎం సిపిఐ నాయకులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-త్రిపురాంతకం : జీఓ నెంబర్ ఒకటిని రద్దుచేయాలని సీపీఐ, వామపక్షాల ఆధ్వర్యంలో నిరసన తెలియపరచారు. ముందుగా సీపీఐ కార్యాలయం నుండి బస్టాండ్ సెంటర్ వరకు జండాలతో ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో జీఓ నెంబర్ ఒకటిని రద్దు చేయాలి, జగన్మోహన్ రెడ్డి డౌన్ డౌన్ అని నినాదాలు పలికారు. అనంతరం బస్టాండ్ సెంటర్ వద్ద జీఓ నెంబర్ ఒకటి నకలు పత్రాలను కాల్చారు. సీపీఐ నియోజక వర్గ కార్యదర్శి శ్రీనివాస్ మాట్లాడుతూ జీఓ నెంబర్ ఒకటిని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. నిన్నటి రోజున వెల్లంపల్లిలో యర్రగొండపాలెం నియోజకవర్గ ఎమ్మెల్యే,గ్రామీణ పట్టణాభివృద్ధి మంత్రి సురేష్ జాతీయ రహదారిపై ఊరేగింపు కనిపించలేదా అన్నారు. చంద్ర బాబు నాయుడు సభ నిర్వహిస్తే వారిపై ఎన్నడూలేని జీఓ నెంబర్ 1 బయటకు తీసుకువచ్చి వారిపై కేసులు పెట్టడం హేయమైన చర్య అన్నారు. ఎప్పుడో బ్రిటీష్ కాలంలో తెచ్చిన జీఓ నెంబర్1 ఇప్పుడు అమలు పరచడం ఏమిటి అని ప్రశ్నించారు. ఈకార్యక్రమంలో మండల కార్యదర్శి బాణాల రామయ్య,పట్టణ కార్యదర్శి కాసిం, నాగేశ్వరావు, మల్లికార్జున, రాజ, తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-కనిగిరి : ప్రజాస్వామ్యక జీవో నెంబర్ ఒకటిని తక్షణమే రద్దు చేయాలని సిపిఐ కనిగిరి మండల కార్యదర్శి జిపి రామారావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం ప్రజాస్వామ్య వ్యవస్థను నిర్వీర్యం చేసే, ప్రజా హక్కులను కాలరాసే జీవో నెంబర్ ఒకటిని వ్యతిరేకిస్తూ నిరసన కార్యక్రమం చేయడంతో పాటు ఆర్డిఓ సందీప్ కుమార్‌కు వినతిపత్రం అందించారు. జీవో ఒకటి జగన్ ప్రభుత్వం కేవలం రాజకీయ కక్ష సాధించేందుకు మాత్రమే అన్నారు. ప్రతిపక్షాల కార్యకలాపాలపై పోలీసు ఉక్కు మోపేందుకు ఈ జీవో ఉపయోగపడుతుందన్నారు. కేవలం కందుకూరు, గుంటూరు ఘటనలను దృష్టిలో పెట్టుకొని జగన్ ప్రతిపక్షాలు ఎటువంటి సభలు సమావేశాలు నిర్వహించుకోకుండా అడ్డుకునేందుకే ఈ జీవో తెచ్చారన్నారు. శాంతి భద్రతలు కాపా డాల్సిన పోలీసులు మీటింగ్లకు పర్మిషన్లు ఇవ్వడం ఏంటని ప్రశ్నించారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఈ చీకటి జీవోను వెనక తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు షరీఫ్, గుజ్జుల బాలిరెడ్డి, బీహెచ్పీఎస్ జిల్లా కార్యదర్శి పందిటి మోహన్, మీరావలి పాల్గొన్నారు.

ప్రతిపక్షాల గొంతునొక్కుతున్న రాష్ట్ర ప్రభుత్వం

విశాలాంధ్ర - శింగరాయకొండ : ప్రతిపక్షాల గొంతు నొక్కడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన జీవో నెం 1ని రద్దు చేయాలని సిపిఐ డిమాండ్ చేసింది. ఈమేరకు రైతుకూలీసంఘం జిల్లా అధ్యక్షులు నాంచార్లు అధ్యక్షతన జరిగిన నిరసన ప్రదర్శనలో జీవో ప్రతులను దగ్ధం చేశారు. కందుకూరు రోడ్డు నుండి అంబేద్కర్ బొమ్మ వరకు నిరసన ప్రదర్శన నిర్వహించారు. అనంతరం సిపిఐ కొండెపి నియోజకవర్గ కార్యదర్శి కె.వీరారెడ్డి మాట్లాడుతూ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం ప్రజాసమస్యలను పరిష్కరించడంలో విఫల మయిందన్నారు. రాష్ట్రంలో మౌలికవసతులు, ప్రాజెక్టులు, రోడ్లను విమర్శించి కేవలం ప్రతిపక్షాల గొంతు నొక్కడమే పనిగా పెట్టుకుందన్నారు. అందుకోసమే జీవో నెం 1ని విడుదల చేసిందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈజీవోను అన్ని ప్రతిపక్షాలు ముక్తకంఠంతో వ్యతిరేకిస్తున్నా యన్నారు. ఇప్పటికైనా ఆజీవోను రద్దు చేసి ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని ఆయన సూచించారు. ఈకార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ నాయకులు సుల్తాన్‌భాషా, సిపిఎం మండల కార్యదర్శి రాము, జైభీమ్ అధ్యక్షులు అంబటి కొండలరావు, కాంగ్రెస్‌యువజన నాయకులు నాయబ్‌రసూల్, జనసేన నాయకులు శ్రీనివాస్, సిపిఐ నియోజకవర్గ సహాయకార్యదర్శి బాలకోటయ్య, మీరా వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

చంద్రబాబుతోనే రాష్ట్ర అభివృద్ధి

విశాలాంధ్ర-హనుమంతునిపాడు : తెలుగుదేశం జాతీయ పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు పిలుపు మేరకు, కనిగిరి నియోజకవర్గం టీడీపీ ఇంచార్జ్ మాజీ శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆదేశాల మేరకు మండల పరిధిలోని గాయంవారిపల్లి గ్రామం నందు శనివారం మండల టీడీపీ అధ్యక్షులు సానికొమ్ము తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో గ్రామపార్టీ అధ్యక్షులు బెల్లంకొండ నాగూరు అధ్యక్షతన ఇదేం ఖర్మ అనే ప్రోగ్రాంని ప్రారంభించారు. సానికొమ్ము తిరుపతిరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో జగన్మోహన్‌రెడ్డి అరాచక పాలన అంతం కావాలంటే ప్రజల్లో చైతన్యం తిరుగుబాటు రావాలని ఆయన అన్నారు. అలానే వైసీపీ చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను పెంచిన ధరలను ప్రజలకు వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు గాయం తిరుపతిరెడ్డి, బ్రహ్మంగౌడ్, కోటపాటి శేషయ్య, ముప్పా రంగ సాయి యాదవ్, చీకటి వెంకట సుబ్బయ్య, మోరా శశికాంత్ రెడ్డి,పగడాల శ్రీరాములు, మోహన్‌రావు, ఆనందరావు, నాగయ్య, వీరరామయ్య, మాణిక్యరావు, అడివయ్యా, తదితర టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

SBI భారతీయ స్టేట్ బ్యాంక్
దర్శి, ఎడిబి బ్రాంచి, ప్రకాశం జిల్లా.

ఇ-వేలం ద్వారా వాహనము అమ్మకం

ఈ దిగువ ఉదహరించిన ఖాతాదారు మా బ్యాంకు నుండి వాహనము కొనుగోలు నిమిత్తం లోను సౌకర్యమును పొందియున్నారు. బ్యాంకుకు చెల్లించవలసిన వాయిదాలను సక్రమంగా చెల్లించనందున బ్యాంకు వారు వాహనమును స్వాధీనం చేసుకొని **"యధాతధ స్థితి"**లో వేలం ద్వారా అమ్ముటకు నిర్ణయించినారు. వాహనము లోన్ తాలూకు అసలు బకాయిసొమ్ము, వడ్డీ మరియు ఇతర ఖర్చులు రాబట్టుకొనుటకై ఇ-వేలమునకు ఆహ్వానించడమైనది.

ఋణగ్రహీత	వాహనం నెం. & వివరములు	రిజర్వు ధర / ఇయండి
శ్రీ యం. సూర్యనారాయణ	AP 27BM 3739, Tata Tiago XZA 1.2 RTN BSIV	రూ.3,10,000 / రూ.31,000

ఇ-వేలం తేది: 13-01-2023, మ॥ 12.00 గం॥ల నుండి మ॥ 1.00 గం॥ల వరకు
బిడ్స్ సమర్పించుటకు ఆఖరు తేది: 11-01-2023 సా॥ 4.00 గం॥ల వరకు

ఇయండి 10% బ్యాంకర్స్ డిడిను దర్శి, ఎడిబి బ్రాంచి పేరున తీయవలెను బిడ్ పెంపుదల: బిడ్డర్స్ వారి ఆఫర్ ధరలను రూ.1,000/- గుణింపులో ఆన్‌లైన్‌లో హెచ్చించవలెను. **నియమ నిబంధనలు:** (1) రిజర్వు ధరకన్నా తక్కువ ధరకు వాహనము అమ్మబడదు. (2) విజయవంతమైన పాటదారుడు అంగీకరించిన అమ్మకపు ధరలో కనీసం (10%+15%) తక్షణమే చెల్లించవలెను. మిగిలిన సొమ్మును 15 రోజులలోపు చెల్లించని పక్షంలో ఎటువంటి నోటీసు లేకుండా అప్పటివరకు చెల్లించిన మొత్తమును కోల్పోవుదురు. (3) వేలం వాయిదా వేయుటకు, రద్దుచేయుటకు బ్యాంకు వారికి అధికారం కలదు. (4) 11-01-2023 న తేదిన ఉ॥ 10 గం.ల నుండి సా॥ 4 గం.ల వరకు శ్రీ అనిల్ కుమార్ గారిని (ఫోన్: 994981 1226) సంప్రదించి వాహనమును తనిఖీ చేసుకోగలరు. (5) ఇతర వివరములకు అధీకృత అధికారి, దర్శి, ఎడిబి బ్రాంచి నందు మరియు ఇ-వేలం కొరకు మెస్సర్స్ సి1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, శ్రీ ధరణికృష్ణ, మొబైల్ నెం.9948182222 నందు సంప్రదించవచ్చును.

తేది:07-01-2023, ప్రదేశం: దర్శి | సం/- అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

'బహుజనుల మహాసంకల్పం' జయప్రదం చేయాలి

విశాలాంధ్ర-అద్దంకి : ఉమ్మడిగా ఉన్న ఎస్సీ రిజర్వేషన్లను ఈపార్లమెంట్ సమావేశాల్లో ఏబిసిడిలుగా వర్గీకరించే బిల్లును ప్రవేశపెట్టి చట్టమద్దత కల్పించాలని కోరుతూ బహుజనుల మహాసంకల్పం పేరుతో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఈనెల 20 నుంచి ఫిబ్రవరి 1వరకు అన్ని జిల్లా కలెక్టరేట్లు,ఆర్డీఓ,తహశీల్దార్ కార్యాలయాల ముందు తలపెట్టిన ధర్నాను జయప్రదం చేయాలని ఏ.పి ఎమ్మార్పీఎస్ అధికార ప్రతినిధి తిరువీధి బాబూరావు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. దర్నాకు కార్యకర్తలను సమాయత్తం చేయడానికి శనివారం అద్దంకి వచ్చిన ఆయన స్దానిక రహదారుల అతిథిగృహం వద్ద మహాసంకల్పం కరపత్రాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ అద్దంకి నియోజకవర్గ అధ్యక్షులు కందుకూరి కృపారావు మాదిగ,స్దానిక నాయకులు కొలకలూరి ప్రసాద్,మందా లాజర్,కోండ్రు కళ్యాణ్,నాగారున తదితరులు పాల్గొన్నారు.

క్రికెట్ టోర్నీ ప్రారంభం

విశాలాంధ్ర-పొన్నలూరు : మండలంలోని కే అగ్రహారం గ్రామం నందు శనివారం క్రికెట్ టోర్నమెంట్స్ నిర్వహించారు. మొదటి ప్రైజ్ వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ పల్నాటి వెంకటేశ్వరరెడ్డి 15,116 రెండవ ప్రైజ్ శుభోదయం కరస్పాండెంట్ పెద్దిరెడ్డి 7,116 విజేతలకు అందజేయడం జరుగుతుంది. స్వర్గీయ డాక్టర్ భాస్కర్‌రావు తనయుడు కిషోర్ ఆధ్వర్యంలో మొదటి బహుమతి రెండో బహుమతి మూడో బహుమతి వారికిట్రోఫీలు బహూకరించడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో కే అగ్రహారం సర్పంచ్ షేక్ చిన్న మస్తాన్ మాట్లాడుతూ విజేతలకు ట్రోఫీలు అందజేయడంలో డాక్టర్ భాస్కరరావు ప్రజలకు చేసిన ఉన్నత సేవల గురించి చాలా గొప్పగా తెలియజేశారు. అదే మనస్తత్వం తన కుమారుడికి ఉండటంతో విజేతలకు తన వంతు సహకారంతో ట్రోఫీలు అందజేస్తానని తెలియజేయడం చాలా ఆనందకరంగా ఉందని సర్పంచ్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పలువులు క్రీడాకారులు గ్రామస్తులు పాల్గొన్నారు.

సంక్రాంతి సంబరాలకు ఏర్పాట్లు

విశాలాంధ్ర-యద్దనపూడి : యద్దనపూడి మండలంలోని అన్ని గ్రామాలలో పనిచేస్తున్న ఉద్యోగస్తులకు మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు సంక్రాంతి సంబరాలను ఎంపీడీవో టీవీ కృష్ణకుమారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని ఉద్యోగులందరికీ వివిధ రకాల క్రీడలు పోటీలు నిర్వహించారు. ముగ్గుల పోటీలు, భోగిమంటలు, ఏర్పాటు చేశారు. అనంతరం మహిళలు పొంగళ్ళు పెట్టి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. గెలుపొందిన వారికి బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పి రజిని, సర్పంచ్ రేణుక, మండలంలోని అన్ని గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు పాల్గొన్నారు.

పోలేరమ్మకు నెల పొంగళ్లు

విశాలాంధ్ర-ముండ్లమూరు : మండల కేంద్రమైన ముండ్లమూరులో గల పోలేరమ్మ దేవాలయం నిర్మించి సంవత్సరం పూర్తయిన సందర్భంగా నెలపొంగళ్ళు శనివారం నిర్వహించారు. మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారికి పొంగళ్ళు సద్ది పొంగించి నైవేద్యం సమర్పించారు. తెల్లవారుజాము నుండే మహిళలు ఉపవాసాలు ఉండి అత్యంత భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు.

అర్హులందరికీ పింఛన్లు

విశాలాంధ్ర-హనుమంతునిపాడు : అర్హత ఉన్న ప్రతి అవ్వ తాతలకి కొత్త పింఛన్లు సంక్షేమ పథకాలు అందించడమే వైసీపీ ప్రభుత్వం లక్ష్యమని హనుమంతునిపాడు మండలం ఎంపీపీ గాయం సావిత్రి పేర్కొన్నారు. నూతనంగా పెంచిన వైయస్సార్ పెన్షన్ కానుక పథకంలో భాగంగా శనివారం హనుమంతునిపాడు మండల ఎంపీడీవో కార్యాలయం నందు ఏర్పాటు చేసిన సభకు ఎంపీడీవో జివి కృష్ణారావు అధ్యక్షతన వహించారు. ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఎంపీపీ గాయం సావిత్రి మాట్లాడుతూ అర్హత ఉన్న ప్రతి ఒక్కరిని ఆరు నెలలకు ఒకసారి గుర్తించడంతో పాటు ఇచ్చిన మాట ప్రకారం సీఎం జగన్మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాలను అందిస్తున్నారని ఆమె తెలిపారు. మాజీ ఎంపీపీ గాయం బల రామిరెడ్డి, ఎంపీటీసీ ఉడుముల వెంకట సుబ్బారెడ్డి,సర్పంచ్ భవనం కృష్ణారెడ్డి, యక్కంటి శ్రీనివాసులురెడ్డి, తిమ్మారెడ్డి పల్లి వైసీపీ ఇంచార్జ్ కస్తాల బాలాజీ, మండల మహిళా అధ్యక్షురాలు కస్తాల బేబీ, ఆదినారాయణ, కత్తి రాజారావు, ఉప సర్పంచ్‌లు బెంజిమెన్, శోభ, గురు ప్రసాద్ పాల్గొన్నారు.

లోపభూయిష్టం 'జగనన్న శాశ్వత భూహక్కు'

- తప్పుల తడకగా జగనన్న భూ హక్కు పత్రాలు
- ఎడిట్ ఆప్షన్‌ను ఇప్పటికీ బయట పెట్టని ప్రభుత్వం
- ఒకే ఎల్‌పి నెంబర్‌లో అనేకమంది రైతుల పేర్లు
- ప్రకాశం జిల్లా అభివృద్ధి వేదిక అధ్యక్షులు చుండూరి రంగారావు

విశాలాంధ్ర-ఒంగోలు : జగనన్న భూ హక్కు పత్రాలు లోపభూయిష్టంగా ఉన్నాయని ప్రకాశం జిల్లా అభివృద్ధి వేదిక అధ్యక్షులు చుండూరి రంగారావు పేర్కొన్నారు. స్థానిక ఒంగోలు ప్రెస్ క్లబ్ లో శనివారం మీడియా సమావేశం నిర్వహించారు. రంగారావు మాట్లాడుతూ జగనన్న భూహక్కు పత్రాలు తప్పులు తడకగా ఉన్నాయని, మద్దిపాడు, టంగుటూరు మండలాలలో ఇచ్చిన జగనన్న భూ హక్కు పత్రాలను పరిశీలిస్తే తేట తెల్లమవుతుందన్నారు. తప్పులను సరిదిద్దుకుని ఎడిట్ ఆప్షన్‌ను ప్రభుత్వం ఇప్పటివరకు బహిర్గతం చేయలేదని అన్నారు. కొన్ని ప్రాంతాల్లో 40శాతం, మరికొన్ని ప్రాంతాల్లో 60 శాతం, మరికొన్ని ప్రాంతాల్లో 70శాతం తప్పులు దొరికిన జగనన్న భూ హక్కు పత్రాలు సరి చేసుకోవడం రైతులకు మరింత జటిలం కానున్నదని ఆరోపించారు. ఇప్పటికే సర్వే పూర్తయినట్లుగా చెప్తున్న 1845 గ్రామాల్లోని సుమారు 8 లక్షల మంది భూ యజమానులకు జగనన్న భూ హక్కు పత్రం ముఖ్యమంత్రి జగన్ ఫోటోలతో నవంబర్ 23, 2022న ఇవ్వడం ప్రారంభించారన్నారు. కొత్తగా ఇచ్చే పాస్ పుస్తకాలలో పట్టాదారు పేరు, భర్త లేక తండ్రి పేరు, ఆధార్ నెంబర్, మొబైల్ నెంబర్, ఏ విధంగా భూమి సంక్రమించి నది, ఏ ఉత్తర్వుల దాఖలా వివరాలతో భూ యజమాని ఫోటోతో, ఎల్ పి నంబర్, పాత సర్వే సబ్ డివిజన్ నెంబర్, ఎల్ పి నెంబర్ విస్తీర్ణం, మెట్ట లేక మాగాణి తదితర వివరాలతో పాస్ పుస్తకం రూపొందించాలన్నారు. అనేక గ్రామాలలో ప్రచురించిన ఆర్‌ఓఆర్ లు, డ్రాఫ్ట్ ల్యాండ్ రిజిస్టర్లు పరిశీలించిన మీదట అనేక అంశాలు వెలుగులోకి వచ్చాయన్నారు. ఓపిడిఆర్ రాష్ట్ర అధ్యక్షులు చావాలి సుధాకర్ మాట్లాడుతూ ప్రభుత్వం ఇప్పటికైనా భూ రీ సర్వే లో క్షేత్రస్థాయిలో సమస్యలను పరిశీలించి తగిన పరిష్కారాలు చూపుతూ జగనన్న భూహక్కు పత్రాలను ఎటువంటి తప్పులు లేకుండా ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో అఖిలభారత రైతు కూలీ సంఘం జిల్లా కార్యదర్శి నాగరాజు, ఏపీ రైతు కూలీ సంఘం జిల్లా కార్యదర్శి లలిత కుమారి తదితరులు పాల్గొన్నారు.

10న కామ్రేడ్ పొత్తూరి పేరయ్య సంస్మరణ సభ

విశాలాంధ్ర-మద్దిపాడు : సీనియర్ కమ్యూనిస్టు, పేదల పక్షపాతి, కామ్రేడ్ నల్లూరి అంజయ్య అనుచరుడు కామ్రేడ్ పొత్తూరి పేరయ్య సంస్మరణ సభను ఈ నెల 10వ తేదీ మారెళ్ళగుంటపాలెం సమీపంలోని సరోజ్ సేవ ఫౌండేషన్ ఆసరా కేంద్రం నందు ఉదయం 10 గంటలకు పోతూరి సుబ్బమ్మ -పేరయ్య కమ్యూనిటీ హాల్ నందు ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి గౌరవాధ్యక్షులు నల్లూరి వెంకటేశ్వర్లు (అన్న) అధ్యక్షతన నిర్వహించినట్లు కమ్యూనిజం మాస పత్రిక సంపాద కులు సీనియర్ కమ్యూనిస్టు నాయకులు ఎంసి వెంకటేశ్వర్లు ఓ ప్రకటనలో తెలిపారు. ఈ కార్య క్రమానికి ముఖ్య అతిథులుగా ఆంధ్రప్రదేశ్ సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ కే రామకృష్ణ, స్థానిక ఎమ్మెల్యే టీజేఆర్ సుధాకర్ బాబు, మాజీ ఎమ్మెల్యే బిఎన్ విజయ్ కుమార్, అఖిలభారత్ కిసాన్ సభ అధ్యక్షులు ఆర్ వెంకయ్య, విశిష్ట అతిథులు సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి కామ్రేడ్ జేవివి సత్యనారాయణమూర్తి, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ గుజ్జుల ఈశ్వరయ్య పాల్గొనున్నట్లు ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొనాలని ఎంసీ వెంకటేశ్వర్లు కోరారు.

బాలికను మోసం చేసిన ప్రబుద్ధుడు

- శిశువుకు జన్మనిచ్చిన బాలిక
- పరువుపోతుందని అమ్మకానికి బాలిక అన్న నిర్ణయం
- వలంటీర్ చొరవతో రిమ్స్‌లో చేరిక

విశాలాంధ్ర-నాగులుప్పలపాడు : ఓ ప్రబుద్ధుడి మోసానికి బలైన బాలిక(17) శిశుకు జన్మనిచ్చింది. దీంతో బాలిక కుటుంబీకులు శిశువును అమ్మకానికి ఉంచగా, వలంటీర్లు ఐసీడీఎస్ చొరవతో తల్లీబిడ్డలను రిమ్స్‌కు చేర్చారు. నాగులుప్పలపాడుకు ఆరుకిలోమీటర్ల దూరంలో ఉన్న ఓ గ్రామంలో బాలికతో బాపట్ల జిల్లా పొన్నూరుకు చెందిన కారు డ్రైవర్ నరేష్‌కు పరిచయం ఉంది. బాలిక తండ్రి గతంలో అనారోగ్యంతో బాధపడేవాడు. ఈ క్రమంలో ఆయనను వైద్యం కోసం సదరు కారు డ్రైవర్ కర్నూలు తీసుకెళ్లేవాడు. ఈ క్రమంలో బాలికతో పరిచయం పెంచుకున్నాడు. పెళ్లిచేసుకుంటానని నమ్మించి గర్భవతిని చేశాడు. ఈ క్రమంలో బాలిక తండ్రి మృతిచెందాడు. గర్భంలో శిశువు పెరిగి పెద్దయ్యి ఇటీవల బాలిక శిశువుకు జన్మనించింది. ఈ క్రమంలో కారు డ్రైవర్ గురించి వాకాబు చేయగా, అతడికి అప్పటికే వివాహం అయ్యిందని తెలిసింది. భార్య పిల్లలు ఉన్నారు. దీంతో తాము మోసపోయామని బాలిక తరుపువారు గుర్తించారు. పరువు పోతుందని భావించిన బాలిక తరుపు బంధువులు ప్రస్తుతం పుట్టిన శిశువును విక్రయించాలని నిర్ణయించారు. ఈ విషయం బయటకు పొక్కడంతో వలంటీర్, ఐసీడీఎస్ సహకారంతో బాలిక శిశువును ఒంగోలు రిమ్స్‌కు తరలించి చికిత్స అందిస్తున్నారు.

అర్హత ప్రామాణికంగా పింఛన్ల పంపిణీ

విశాలాంధ్ర-కొమరోలు : వైసీపీ పాలనలో ముఖ్య మంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అర్హత ప్రామాణికంగా పేదలకు పింఛన్లు పంపిణీ చేస్తున్నారని ఎమ్మెల్యే అన్నా రాంబాబు అన్నారు. వైయస్సార్ పింఛన్ల పంపిణీ వారోత్సవాల్లో భాగంగా శనివారం కొమరోలు ఎంపీడీఓ కార్యాలయం ఆవరణలో నిర్వహించిన నూతన పింఛన్లు పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే అన్నా పాల్గొని మాట్లాడారు. ఎమ్మెల్యే అన్నా మాట్లాడుతూ పేదల పక్షపాతి అని, మధ్యవర్తిత్వం, దళారీతనం లేని సంక్షేమాన్ని నేరుగా పేదలకు చేరవేయడంలో జగనన్న సేవలు అమోఘమన్నారు. అనంతరం నూతనంగా మంజూరైన కొత్త పింఛన్లను లబ్ధిదారులకు అందజేసారు. సంక్షేమ పథకాలను ప్రజల ముంగిటకు చేరువ చేయడంలో లబ్ధిదారులకు, ప్రభు త్వానికి అనుసంధాన వ్యవస్థగా గ్రామ, వార్డు సచివాలయం, వాలంటీర్లు వ్యవస్థను ఏర్పాటుచేసి, పాలనలో పారదర్శకత, జవాబుదారీతనం పెంపొందింప జేశారని గుర్తుచేశారు. ఇచ్చిన మాట కోసం ఎంతైనా కష్టపడే ముఖ్యమంత్రి మన రాష్ట్రానికి ఉండడం ప్రజల అదృష్టం అన్నారు. మండల ప్రజా ప్రతినిధులు, వైస్సార్సీపీ నాయకులు, ఎంపీపీలు, ఎంపీటీసీలు, జడ్పీటీసీ సభ్యులు, సర్పంచ్లు, అధికారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షురాలు కామూరి అమూల్య, జడ్పిటిసి సారే వెంకట నాయుడు, తాటిచెర్ల ఎంపిటిసి కామూరి శ్రీని వాసరెడ్డి, నల్లకుంట్ల ఎంపీటీసీ చెన్నారెడ్డి, వెంకటేశ్వర్‌రెడ్డి, ఇన్చార్జ్ ఎంపీడీవో నరసయ్య, డిప్యూటీ తాసిల్దార్ షేక్ ఇబ్రహీం ఖలీల్, ఏపీఓ మహాలక్ష్మి, హౌసింగ్ ఏఈ కృష్ణారెడ్డి, ఏపీఎం పాండురంగ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి రూ.10 వేల అందజేత

విశాలాంధ్ర-సంతనూతలపాడు : మండల కేంద్రమైన సంతనూతలపాడు అంబేద్కర్ కాలనీకిచెందిన బల్లికురవ శ్రీనివాసరావు (34) గుండెపోటుతో మృతి చెందారు. శనివారం వారి కుటుంబానికి వైఎస్ఆర్ బీమా క్రింద మట్టి ఖర్చుల కొరకు స్థానిక గ్రామ సర్పంచ్ దర్శి నాగమణి పదివేల నగదును అందజేశారు. మరో 90 వేల రూపాయలను జమ కానున్నట్లు వారి తెలిపారు. వీరు వెంట వైస్ ఎంపీపీ తన్నీరు రాగమ్మ, సచివాలయం 1 వెల్ఫేర్ అసిస్టెంట్ పి శివ రాజశేఖర్ ఉన్నారు.

పరిశుభ్రతతో వ్యాధులు దూరం

విశాలాంధ్ర-ముండ్లమూరు : ప్రతి ఒక్కరూ పరిశుభ్రత పాటించినట్లయితే వ్యాధులు దరి చేరవని వైద్యాధికారి సిహెచ్ ప్రవీణ్‌కుమార్ అన్నారు. మండలంలోని మారెళ్ళ ఆరోగ్య కేంద్రం పరిధిలో గల పూరిమెట్ల గ్రామంలోని డాక్టర్ వైయస్సార్ క్లినిక్ నందు శనివారం ఫ్యామిలీ ఫిజీషియన్ వైద్య సేవలు నిర్వహించారు. వైద్యాధికారి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలు తమ ఇంటి పరిసరాలను పరశుభ్రంగా ఉచ్చుకున్నట్లయితే వ్యాధులు దరి చేర వని అన్నారు. ఇంటి చుట్టు ప్రక్కల తాగి పడవేసిన కొబ్బరి బోండాలు ప్లాస్టిక్ డిస్పోసల్ గ్లాసులు లేకుండా చేసుకోవాలన్నారు. చెత్త చెదారం లేకుండా చేసుకోవాలన్నారు. ఈ శిబిరంలో 80 మందికి వైద్య పరీక్షలు నిర్వహించగా అందులో గర్భవతులు 8 బాలింతలు3 షుగర్35 బిపి25 జలుబు దగ్గులు జ్వరాలు 9 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో 104డీఈవో వెంకట ప్రసాద్ వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

అర్హులందరికీ పింఛన్లు పంపిణీ

సర్పంచ్ గుద్దెపోగురమేష్

విశాలాంధ్ర-పెద్దారవీడు : అర్హత ఉన్న ప్రతి అవ్వా తాతలకి కొత్త పింఛన్లు, సంక్షేమ పథకాలు అందించడమే వైసీపీ ప్రభుత్వ లక్ష్యమని మండల సర్పంచుల సంఘం ఉపాధ్యక్షులు సుంకేసుల సర్పంచ్ గుద్దెపోగు రమేష్ అన్నారు. నూతనంగా పెంచిన వైఎస్సార్ పెన్షన్ కానుక పథకంలో భాగంగా మండలంలోని సుంకేసుల గ్రామంలోని సచివాలయంలో సర్పంచి రమేష్ చేతుల మీదుగా వైసీపీ నాయకులు గురువారం పంపిణీ చేశారు. సర్పంచి మాట్లా డుతూ అర్హత ఉన్న ప్రతి ఒక్కరిని ఆరు నెలలకు ఒకసారి గుర్తించడంతో పాటు ఇచ్చిన మాట ప్రకారం సీఎం జగన్మో హనరెడ్డి సంక్షేమ పథకాలను అందిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వెలోరే, ఎడ్యుకేషన్ అసిస్టెంట్ కోర్ర శ్రీను నాయక్,వైస్ సర్పంచి కోటకొండ నాగమణి కోటేశ్వరరావు, వైసీపీ నాయకులు ఆవుల నాగిరెడ్డి,గుద్దెపోగు వెంకట సుబ్బయ్య, గుర్రం ముత్యాలయ్య పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

మాజీ ఎమ్మెల్యే ఉడుముల

విశాలాంధ్ర-కొనకనమిట్ల : అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలను అందిస్తున్న మన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అభినందనీయుడని కంభం మాజీ ఎమ్మెల్యే ఉడుముల శ్రీని వాసులురెడ్డి అన్నారు. శనివారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో పెంచిన కొత్త పింఛన్లను ప్రారంభించి ఈ సందర్భంగా మాట్లాడారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీల మేరకు పింఛన్ల 2775 అందించి మాట తప్పని మడమ తిప్పం నాయకుడు మన జగనన్నని కొనియాడారు. రానున్న ఎన్నికల్లో మల్ల జగనన్న గెలిపించేందుకు మనమందరం కృషి చేయాలన్నారు. ఎంపీపీ ఎం మురళీకృష్ణ జడ్పిటిసి సభ్యుడు ఏ ఏడుకొండలు మాట్లాడుతూ పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలను అందజేస్తున్న మన ముఖ్యమంత్రికి సాటి ఎవ్వరు లేరన్నారు. మరలా ఎన్నికల్లో సీఎంగా జగన్‌ను ఎమ్మెల్యేగా కుందూరు నాగార్జునరెడ్డిని గెలిపించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. అనంతరం కొత్తగా మంజూరైన 230 మందికి పింఛన్లను పింఛన్ సొమ్మును మంజూరు పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో పి శ్రీనివాసరావు, నాయకులు కామసాని వెంకటేశ్వర్‌రెడ్డి, ఉడుముల పేద కాశిరెడ్డి, చిన్న వెంకటరెడ్డి, పలువురు ఎంపీటీసీ సభ్యులు, సర్పంచులు పంచాయితీ కార్యదర్శులు, వెల్ఫేర్ అసిస్టెంట్లు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

అవినీతి నిర్మూలనపై అవగాహన

విశాలాంధ్ర-పెద్దారవీడు : హనుమాన్ జంక్షన్‌లో ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంక్‌లో అవినీతి నిర్మూలనపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకు కుంట బ్రాంచ్‌లో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. బ్యాంకు మేనేజర్ ఎస్‌కే కరీమా మాట్లాడుతూ అవినీతి నిర్మూలన ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. దేశం అభివృద్ధికి అవినీతి అవరోధంగా మారిందాన్నారు. సైబర్ క్రైమ్‌పై జరుగుతున్న మోసల గురించి లబ్ధిదారులకు వివరించారు. ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకులో ఇస్తున్న వ్యవసాయ లోన్లు, హౌసింగ్ లోన్లు, సీనియర్ సిటిజన్ డిపాజిట్లు, డ్వాక్రా మహిళలకు ఇస్తున్న రుణాల వడ్డీ రేట్లు గురించి ఆమె తెలిపారు. సకాలంలో రుణాలు కట్టిన వారికి మాత్రమే ప్రభుత్వం వారు ఇస్తున్న రాయితీ అందుతున్నది. ప్రతి ఒక్కరూ ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన, ప్రధాన మంత్రి జీవన జ్యోతి అటల్ పించన్ యోజన వంటి పథకాలు గురించి ఖాతాదారులకు తెలియచేశారు. ఫీల్డ్ ఆఫీసర్ లక్ష్మణ్ అనిల్ కుమార్, క్యాషియర్ కోటి బాబు, బ్యాంక్ సిబ్బంది హరి నారాయణ, హర్షవర్ధన్, పాల్గొన్నారు.

జాతీయస్థాయిలో రాణించేందుకే సీబీఎస్ఈ ఏర్పాటు

విశాలాంధ్ర-ఒంగోలు టౌన్ : జాతీయస్థాయిలో విద్యార్థులు పరీక్ష విధానాల్లో రాణించాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం సిబిఎస్ఇ సిలబస్‌ను ప్రభుత్వ పాఠశాలలో అమలుపరుస్తుందని జిల్లా విద్యాశాఖ అధికారి బి.విజయభాస్కర్ తెలిపారు. శుక్రవారం ఒంగోలు నవోదయ పాఠశాలలో గత రెండు రోజులుగా నిర్వహిస్తున్న శిక్షణ ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ శిక్షణకు ఒంగోలు ఎంఈఓ టి.కిషోర్‌బాబు కోఆర్డినేటర్ అధ్యక్షతన జరిగాయి. డిఇఓ మాట్లాడుతూ జిల్లాలో 63 పాఠశాలలను సిబిఎస్ఇ స్కూల్స్‌గా మార్చడానికి సీబీఎస్ఈ బోర్డు అంగీకారం తెలిపిందన్నారు. ఈ స్కూల్స్‌లో పనిచేస్తున్న హెచ్‌ఎంలతోపాటు మరొక టీచర్ను రెండు రోజులపాటు శిక్షణకు పంపడం జరిగింది అన్నారు. ఒంగోలు మార్కాపురం నవోదయ విద్యాలయాల్లో శిక్షణ ఇచ్చామన్నారు. ఉపాధ్యాయులందరూ సీబీఎస్ఈ నియమావళి సిలబస్ పరీక్ష విధానాలపై పూర్తిస్థాయిలో అవగాహన పొంది ఉండాలన్నారు. విద్యార్థుల్లో సామాజిక స్పృహతో బాధ్యతాయుతంగా వ్యవహరించేటట్లు విద్యను అందించాలని కోరారు. శిక్షణలో పాల్గొన్న రిసోర్స్ పర్సన్‌లకు ఉపాధ్యాయులకు పార్టిఫికేషన్ సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డిసిఇబి కార్యదర్శి డి వెంకారెడ్డి, ఏఎంఓ సిహెచ్ సుబ్బారావు, నోడల్ ఆఫీసర్స్ పూర్ణచంద్రరావు, రాష్ట్ర జిల్లా రిసోర్స్ పర్సన్‌లు రమాదేవి, రామయ్య, అనురాధ పాల్గొన్నారు.

అర్హత ప్రామాణికంగా కంభంలో నూతన పింఛన్లు పంపిణీ

- ఎమ్మెల్యే అన్నా రాంబాబు

విశాలాంధ్ర-కంభం : కొత్తగా 143 ఫించన్లు మంజూరు అయిన సందర్భంగా కంభంలో వైసీపీ పాలనలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అర్హత ప్రామాణికంగా పేదలకు పింఛన్లు పంపిణీ చేస్తున్నారని ఎమ్మెల్యే అన్నా రాంబాబు అన్నారు. వైయస్సార్ పింఛన్ల పంపిణీ వారోత్సవాల్లో భాగంగా శనివారం కంభం ఎంపీడీఓ కార్యాలయం ఆవరణలో నిర్వహించిన నూతన పింఛన్లు పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే అన్నా పాల్గొని మాట్లాడారు. ఎమ్మెల్యే అన్నా మాట్లాడుతూ పేదల పక్షపాతి అని, మధ్యవర్తిత్వం, దళారీతనం లేని సంక్షేమాన్ని నేరుగా పేదలకు చేరవేయడంలో జగనన్న సేవలు అమోఘమన్నారు. అనంతరం నూతనంగా మంజూరైన కొత్త పింఛన్లను లబ్ధిదారులకు అందజేసారు. సంక్షేమ పథకాలను ప్రజల ముంగిటకు చేరువచేయడంలో లబ్ధిదారులకు, ప్రభుత్వానికి అనుసంధాన వ్యవస్థగా గ్రామ, వార్డు సచివాలయం, వాలంటీర్లు వ్యవస్థను ఏర్పాటుచేసి, పాలనలో పారదర్శకత, జవాబుదారీతనం పెంపొందింపజేశారని గుర్తుచేశారు. కేవలం ఎన్నికల కోసమే వాగ్దానాలు, హామీలు గుప్పిస్తూ ప్రజలను మభ్యపెట్టే గత రాజకీయాలకు పాతరవేసి, సరికొత్త ఒరవడికి జగనన్న శ్రీకారం చుట్టారన్నారు.

పింఛన్లు పంపిణీ

విశాలాంధ్ర-పెద్దారవీడు : మండలంలోని రేగమానుపల్లి గ్రామంలోని సచివాలయంలో జిల్లా సర్పంచుల సంఘం ఉపాధ్యక్షుడు, మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు, సర్పంచ్ రామాంజనేయరెడ్డి నూతన పింఛన్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సుబ్బారెడ్డి, వెల్ఫేర్ అసిస్టెంట్ వేణుగోపాల్‌రెడ్డి, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

అవ్వ తాతల ఆనందమే సీఎంకు సంతోషం

- ఎమ్మెల్యే బుర్ర మధుసూదన్ యాదవ్

విశాలాంధ్ర-కనిగిరి : అవ్వ తాతలు ఆనందంగా ఉండటమే సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి సంతోషమని ఎమ్మెల్యే బుర్ర మసూదన్ యాదవ్ అన్నారు. శనివారం వైయస్సార్ భవన్‌లో కనిగిరి మున్సిపాలిటీ రూరల్ మండలం పింఛన్ల వారోత్సవాల్లో భాగంగా నూతన, పెంచిన పింఛన్లను పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బుర్ర మాట్లాడుతూ వృద్ధులకు, వితంతువులు, వికలాంగులకు ఎంత నగదు ఇచ్చిన తక్కువేనని సీఎం భావించటంతో జగన్మోహన్‌రెడ్డి ప్రమాణ స్వీకారం రోజున తొలి సంతకం పింఛన్ల పంపిణీపై చేశారన్నారు. ఈ నెల నుంచి రూ.2750 ఇస్తున్నారని వచ్చే సంవత్సరం రూ.3000 చేస్తారన్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలు ఇప్పటివరకు 100 శాతం నెరవేర్చారని అన్నారు. చంద్రబాబు నాయుడు వేల హామీలు ఇచ్చి ఒక్కటి కూడా నెరవేర్చలేదని ఎద్దేవా చేశారు. వచ్చే ఎన్నికల్లో ప్రజలందరూ వైసీపీ ప్రభుత్వానికి మద్దతుగా నిలిచి ఎమ్మెల్యేగా తనను ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికి మద్దతు పలకాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్, ఎంపీపీ దంతలూరి ప్రకాశం, జడ్పిటిసి కస్తూరిరెడ్డి, కమిషనర్ డివిఎస్ నారాయణరావు, ఎంపీడీవో మల్లికార్జున రావు, రంగనాయకుల రెడ్డి, వైసీపీ మండల కన్వీనర్ సంఘ సుబ్బారెడ్డి, వైస్ చైర్మన్ మాణిక్యరావు,పిల్లి లక్ష్మీనారాయణ రెడ్డి, అరుణోదర్, మూల గోపాల్ రెడ్డి, కంటూ గురువయ్య, బసిరెడ్డి బుచ్చిరెడ్డి, సయ్యద్ నాయిబ్ రసూల్, పెన్నా ఏడుకొండలు, రమణ బోయిన శ్రీనివాసులు, సర్పంచులు, ఎంపీటీసీలు, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

సచివాలయంలో ఆధార్ సెంటర్

విశాలాంధ్ర-కనిగిరి : కనిగిరి మున్సిపాలిటీ పరిధిలోని 20వార్డ్ సచివాలయంలో శనివారం నూతన ఆధార్ సెంటర్‌ను మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్, మున్సిపల్ కమీషనర్ డివిఎస్ నారాయణరావు, ఏపీ వాసవి సత్ర సముదాయం అధ్యక్షులు దేవకి వెంకటేశ్వర్లు ప్రారంభించారు. కనిగిరి ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ దీప, అరుణోదర్, సచివాలయ కన్వీనర్ వైసీపీ నాయకులు కంటూ గురవయ్య, 20 వ వార్డ్ అధ్యక్షులు సంగరాజు సాయి మనోజ్ సచివాలయ సిబ్బంది వాలంటీర్లు పాల్గొన్నారు.

గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణంపై రైతులకు అవగాహన

విశాలాంధ్ర-తాళ్లూరు : గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణం పై మండలంలోని నాగంబొట్లవారిపాలెం గ్రామంలో భూములు కోల్పోయే రైతులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. గ్రామ సర్పంచ్ సిహెచ్ సుబ్బారావు అధ్యక్షతన ఈ కార్యక్రమం ఏర్పాటు చేశారు. తహసీల్దార్ రామ్మోహన్‌రావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణం చేపట్టాలని ఆశయంతో ఈ హైవే నిర్మాణంలో భూములు కోల్పోయాయి రైతులకు నష్టపరిహారం చెల్లిస్తుందని ఆయన తెలిపారు. నష్టపరిహారంలో ఏవైనా లోపాలున్నట్లయితే వెంటనే తెలియజేయాలని ఆయన రైతులను కోరారు. కేంద్ర ప్రభుత్వం రైతులు నష్టపోకుండా ప్రతి అంశానికి నష్టపరిహారం చెల్లిస్తూ వారిని ఆదుకుంటుందని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా భూములు కోల్పోతున్న రైతులు తమ సమస్యలను గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి నరేంద్ర, గ్రామ రెవెన్యూ అధికారులు, సర్వే సిబ్బంది, భూములు కోల్పోతున్న రైతులు, గ్రామస్తులు, సిబ్బంది పాల్గొన్నారు.

వేప, గానుగ నూనెతో మిరప పంటలో తామర పురుగును అరికట్టవచ్చు

విశాలాంధ్ర-యర్రగొండపాలెం : వేప కాలువలతో మిరపండ్లు తామర పురుగును అరికట్టవచ్చునని ఉద్యానవన శాఖ జిల్లా అధికారి వై. గోపిచంద్ అన్నారు. శనివారం యర్రగొండపాలెం నియోజకవర్గంలో ని బోడిరెడ్డి పల్లె గ్రామంలో నిర్వహించిన తోటబడి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ మిరప పంటలో నల్ల తామర పురుగు ఉధృతి ఎక్కువగా ఉందని రైతులు పురుగుమందులను ఎక్కువగా వాడడం వలన ఖర్చు విపరీతంగా పెరుగుతుందని, అలాకాకుండా బులుగు రంగు జిగురు అట్టలు ఎక్కువగా పెట్టుకోవాలని, వేప, కానుగ నూనెలను విరివిగా పిచికారి చేసుకోవాలని, అలాగే వర్టిశీలియం లకాని వంటి జీవసంబంధమైనటువంటి మందులను వాడుకొని తామర పురుగు ఉధృతిని తగ్గించుకోవాలని సూచించారు. అలాగే కాయ కుళ్ళు తెగులు యాంత్ర దినోత్సవలు ఎక్కువగా ఆశించి కాయ పాడవుతుందని దాని నివారణకు, ప్రాపికొనజోల్, క్యాబ్రియో టాప్, నాటివో వంటి మందులను మార్చి పిచికారి చేసుకోవాలని సూచించారు. పెద్దారవీడు మండలంలోని తోకపల్లి, ఓబులక్కపల్లి, త్రిపురాంతకం మండలంలోని కేశినేనిపల్లి, దూపాడు గ్రామాల పరిధిలో ఉద్యాన శాఖ ద్వారా రాయితీకి దరఖాస్తు చేసుకున్నటువంటి కూరగాయల పందిర్లు, షేడ్ నెట్ నర్సరీలను పరిశీలించారు. స్థానిక ఉద్యాన శాఖ అధికారి పి. ఆదిరెడ్డి, వ్యవసాయ మరియు ఉద్యాన సహాయకులు వస్రం నాయక్, ప్రేమ్ కుమార్, శేషగిరి, రైతులు పాల్గొన్నారు.

హుండీ లెక్కింపు

విశాలాంధ్ర - శింగరాయకొండ : స్థానిక శ్రీవరాహ లక్ష్మీనరసిం స్వామి దేవస్థానం హుండీ లెక్కింపు శనివారం అధికారులు చేపట్టారు. గతసంవత్సరం జూన్ ఒకటవతేదీ నుండి నేటి వరకు 5లక్షల 52వేల 725రూపాయల ఆదాయం లభించినట్లు ఇవో కృష్ణవేణి తెలిపారు. ఈలెక్కింపు కార్యక్రమాన్ని దేవస్తానం చైర్మన్ పామర్తి మాధవరావు, ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణ, ఆలయబోర్డు సభ్యులు, సిబ్బంది ఈకార్యక్రమాన్ని పర్యవేక్షించారు.

ఆటో డ్రైవర్ నిర్లక్ష్యంతో నిండు ప్రాణం బలి

విశాలాంధ్ర-కంభం : కంభం మండలం లింగోజిపల్లి గ్రామ సమీపంలో 18 మంది కూలీలతో మార్కాపురం మండలం బొడిచెర్ల గ్రామంలోని మిరప పంటలలోని మిరప కోతలకు ఆటోలో వెళ్తూ ఆటో డ్రైవర్ నిర్లక్ష్యం వలన బోల్తా పడింది. ప్రమాదానికి గల కారణము ఆటో డ్రైవర్ చరవాణిలో (సెల్ ఫోన్) మాట్లాడుతూ డ్రైవింగ్ చేయడమే ఒక నిండు ప్రాణం బలి, 18 మందికి గాయాలైన సంఘటన శనివారం చోటు చేసుకుంది. వీరిలో ముగ్గురి పరిస్థితి విషమం కాగా మేకల అనంత లక్ష్మీ (52 సంవత్సరాలు) అనే మహిళను మార్కాపురం వైద్యశాలకు తరలిస్తుండగా మార్గ మధ్యలో మృతి చెందింది. విషమంగా వున్నవారు పిక్కిలి భాగ్యం, షేక్ మాలాబీ, షేక్.జీనత్, షేక్.రజియా, షేక్,గౌసియ, షేక్.ఖాసీంబి, గాయాలైనవారు నల్లబోతుల లక్ష్మమ్మ, ఇమ్మడి లక్ష్మమ్మ, పరిమితిని మించి కూలీలను ఎక్కించుకోవటం వల్లనే ఇలాంటి ప్రమాదాలు జరుగుతూనే ఉన్నాయని ప్రజల నుండి విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

గుర్తుతెలియని యువకుడి మృతి

విశాలాంధ్ర-సంతనూతలపాడు : మండలంలోని పి గుడిపాడు గ్రామ పరిధిలోని అనూష మినరల్ గ్రానైట్ ఫ్యాక్టరీలో గల వేస్ట్ వాటర్ నిల్వ ఉంచే తొట్టిలో పడి గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందాడు. ఆ వ్యక్తి వయస్సు 25 నుండి 30 సంవత్సరాల లోపు వుంటుందని జీన్స్ ప్యాంటు షర్టు ధరించి ఉన్నాడని ఎస్ఐ శ్రీకాంత్ తెలిపారు. అతని వివరాలు తెలియాల్సి ఉంది. స్థానిక ఎస్సై శ్రీకాంత్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

జగనన్న లే అవుట్లు పూర్తి చేయండి

కలెక్టర్ విజయకృష్ణన్

విశాలాంధ్ర-చీరాల : జగనన్న లే ఔట్స్‌లో గృహ నిర్మాణాలను నెలాఖరు నాటికి పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ అధికారులను ఆదేశించారు. శనివారం చీరాల మండలం వాడరేవు,బుర్లవారిపాలెం కాలనీ, చీరాల నగర్ 2 జగనన్న కాలనీల్లో గృహ నిర్మాణాలను జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్ తనిఖీలు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మంజూరు చేసిన జగనన్న కాలనీల్లో గృహ నిర్మాణాలు వేగవంతం చేయాలని, జగనన్న కాలనీల్లో మంజూరు చేసి స్లాబ్ లెవల్లో ఉన్న గృహాలను జనవరి 26 లోగా పూర్తి చేయాలన్నారు. జగనన్న లే ఔట్ కాలనీల్లో మౌలిక సదుపాయాలు కల్పించడానికి చర్యలు తీసుకోవాలని, జగనన్న కాలనీల్లో విద్యుత్ ,త్రాగునీరు సౌకర్యాలు యుద్ధప్రాతి పాదికపై చేపట్టాలని అన్నారు. గ్రూపుల్లో లేని మహిళలను గుర్తించి వారిని గ్రూపుల్లో చేర్పించి బ్యాంక్ రుణాలను ఇప్పి%శీ%చాలని,గ ృహ నిర్మాణ లబ్దిదారులకు జాతీయ ఉపాధి హామీ పథకం కింద నూరు రోజులు పనిదినాలు కల్పించాలన్నారు. చీరాల నగర్-2 జగనన్న లే ఔట్‌లో గృహ నిర్మాణాల విషయంలో అధికారులు నిర్లక్ష్యంగా ఉన్నారని జిల్లా కలెక్టర్ అధికారుల పై ఆగ్రహం వ్యక్తంచేశారు. చీరాల నగర్ 2 లే ఔట్ లో 322 గృహాలను మంజూరు చేయడం జరిగిందని పనులు అనుకున్న స్థాయిలో జరగడం లేదని అన్నారు. జగనన్న కాలనీలో గృహ నిర్మాణాల పనులు ప్రారంభించి తొమ్మిది నెలలు గడుస్తున్నా అధికారులకు చలనం కలగడం లేదని పద్ధతి మార్చుకోకపోతే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ ప్రసాద్, డిఇఇ గోవింద్‌రెడ్డి, చీరాల నియోజకవర్గ ప్రత్యేక అధికారి అబ్దుల్ సత్తార్, రెవెన్యూ డివిజనల్ అధికారి సరోజిని, తహసీల్దార్ ప్రభాకర్, ఎంపీడీఓ నేతాజీ, గృహ నిర్మాణ శాఖ అధికారులు పాల్గొన్నారు.

జీ తెలుగులో బింబిసార సినిమా, చిరంజీవి లక్ష్మీ సౌభాగ్యవతి సీరియల్ ప్రసారం

విశాలాంధ్ర - ఒంగోలు :

జీ తెలుగు ఛానల్‌లో బింబిసార సినిమాను వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్‌గా ప్రసారం చేయబోతున్నామని, ఈ సినిమాను జనవరి 8, 2023 సాయంత్రం 6 గంటలకు ప్రసారం చేస్తున్నామని ఆ ఛానల్ ప్రతినిధి చెప్పారు. సినిమా కథ విషయానికి వస్తే బింబిసారుడు మహాక్రూరుడని అధికారమే పరమావధిగా త్రిగర్తల సామ్రాజ్యాన్ని పరిపా లిస్తుంటాడని, మాయ అద్దం దొరకడం, ఆ అద్దం వలన అతనికి ఎలాంటి అనుభవాలు ఎదుర య్యాయి, ధన్వంతరిని దక్కించుకోవాలన్న దుష్టుల ఆకాంక్ష ఫలించిందా అనేది మిగిలిన కథ అన్నారు. అదే విధంగా చిరంజీవి లక్ష్మీ సౌభాగ్యవతి అనే సీరియల్ ప్రసారం కాబో తోందని, ఈ సీరియల్ జనవరి 9 సోమవారం నుంచి శనివారం వరకు మధ్యాహ్నం 2.30లకు ప్రసారం అవుతుందన్నారు. ఈ సీరియల్ భాగ్యలక్ష్మి అనే అమ్మాయి చుట్టూ తిరుగుతుందని, భాగ్యలక్ష్మి ఉన్నత భావాలు గల అమ్మాయి. తనకు ఉన్నా లేకపోయినా ఎదుటివారికి ఎల్లవేళలా సాయం చేయాలనే మంచి మనసు కలిగి ఉంటుందని, మరోవైపు మిత్రా గ్రూప్ ఆఫ్ కన్స్ట్రక్షన్ కంపెనీ వారసుడు మిత్రా నందన్. తన కష్టంతో కంపెనీని ఉన్నత స్థాయికి తీసుకువెళ్తాడు. డబ్బుంటే చాలు ఏదైనా సాధించవచ్చు అనే మనస్తత్వం కలిగినవాడు. విరుద్ధ భావాలున్న వీరిద్దరి జీవితాలు, పెళ్లి తర్వాత ఎలా మారాయి అనేదే అసలు కథ అన్నారు.

నేల ఆరోగ్యమే పంట ఆరోగ్యం

విశాలాంధ్ర-తాళ్లూరు : నేల ఆరోగ్యంగా ఉంటేనే పంట ఆరోగ్యంగా ఉంటుందని దీని ద్వారా ప్రజల ఆరోగ్యం బాగుంటుందనే నానుడిని రైతులు గుర్తించి పాటించాలని ఆత్మ ప్రాజెక్టు డైరెక్టర్ జిల్లా మానవ వనరుల సమన్వయకర్త కే అన్నపూరష్ణా అన్నారు. మండల కేంద్రమైన తాళ్లూరులోని రైతు భరోసా కేంద్రం నందు శనివారం ఆత్మ, జిల్లా వ్యవసాయ శాఖ సంయుక్తంగా వివిధ రకాల పంటలు సాగు చేసే రైతులకు పూర్తిస్థాయి అవగాహనతో కూడిన శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆత్మ ప్రాజెక్టు డైరెక్టర్ అన్నపూర్ణ మాట్లాడుతూ రైతులు విచక్షణా రహితంగా రసాయనిక ఎరువులు, పురుగు మందులు అత్యధికంగా వాడడం వల్ల సాగు ఖర్చులు పెరుగుతున్నాయని దీనివల్ల నాణ్యత లేని ఉత్పత్తులను సాగు చేయవలసి వస్తుందని ఆమె అన్నారు. దీనిని అరికట్టడానికి రైతులు నేల ఆరోగ్యాన్ని కాపాడి, పంటల ఆరోగ్యాన్ని కాపాడుకొని, సాగు ఖర్చులను తగ్గించుకోవడానికి సేంద్రియ, జీవ సంబంధిత ఎరువుల వాడకాన్ని, పచ్చి రొట్టె సంబంధిత పైర్లను పండించడాన్ని ప్రారంభించాలని ఆమె తెలిపారు. ఈ సందర్భంగా కంది, పత్తి, వరి, మొక్కజొన్న, సెనగ, పొగాకు, మిరప, పసుపు తదితర పంటలు పండించే 50 మంది రైతులకు శిక్షణతో కూడిన అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేసి యాజమాన్య పద్ధతులను గురించి వివరించారు. జిల్లా మానవ వనరుల కేంద్రం ఏవో వి శేషమ్మ, అద్దంకి సహాయ వ్యవసాయ సంచాలకులు కే ధనరాజ్, జిల్లా మానవ వనరుల కేంద్రం ఏవో ఏ శైలజారాణి, తాళ్లూరు మండల వ్యవ సాయాధికారి బి.ప్రసాదరావు, విస్తారణాధి.కారి నాగరాజు, గ్రామ వ్యవసాయ సహాయ కులు నాయక్,రైతులు పాల్గొన్నారు.

ఆరోపణలు వస్తే చర్యలు తప్పవు

ఎంపీపీ బొరిగొర్ల ఉషామురళీ

విశాలాంధ్ర-దొనకొండ: మండలంలో పని చేస్తున్న సచివాలయ సిబ్బంది మరియు వలంటీర్లపై ఆరోపణలు వస్తే చర్యలు తప్పవంటూ ఎంపీపీ బొరిగొర్ల ఉషామురళీ హెచ్చరించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సచివాలయ సిబ్బంది, వలంటీర్లతో ఆమె శనివారం సమావేశమయ్యారు. రాష్ట్ర ప్రజల అభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి సచివాలయ వ్యవస్థను స్థాపించి లక్షల మందికి ఉద్యోగాలు కల్పించారని, ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిలా పని చేసేందుకై వలంటీర్లను ఏర్పాటు చేశారని గుర్తు చేశారు. మండలంలో పని చేస్తున్న వారందరూ ప్రభుత్వ పథకాలపై ప్రజలకు పూర్తి స్థాయిలో అవగాహన కల్పించి, అర్హులందరికి వాటిని చేర్చడానికి కృషి చేయాలన్నారు. ఈ క్రమంలో అవకతవకలు జరిగినా, లంచాలు తీసుకున్నా, అర్హత ఉన్నప్పటికీ రాజకీయంగా లేదా వ్యక్తిగత కారణాల దృష్ట్యా లబ్ధిదారులను తొలగించటం వంటివి చేస్తే ఎంత మాత్రం సహించేది లేదని, అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు చేరాల్సిందేనని తెలిపారు. సమస్యలు ఏవైనా ఉంటే తమ దృష్టికి తీసుకు రావాలని, కలిసి పరిష్కరించుకుందామని తెలిపారు. కార్యక్రమంలో వైఎస్ ఎంపీపీ మిట్టా కోటిరెడ్డి, ఎంపీడీఓ వి.వసంతరావునాయక్, ఈఓఆర్‌డీ ఎస్.డేవిడ్, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

రైతు భరోసా సిబ్బందికి శిక్షణ

విశాలాంధ్ర-గిద్దలూరు : గిద్దలూరు వ్యవసాయ సబ్ డివిజన్ పరిధిలోని గిద్దలూరు, రాచర్ల, కొమరోలు, బేస్తవారిపేట మండలాల్లో పనిచేస్తున్న రైతు భరోసా సిబ్బందికి ఆధునిక వ్యవసాయ సాంకేతిక పద్ధతులు మరియు ధ్రువీకరణపై శనివారం శిక్షణా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా వనరుల కేంద్రం, ఒంగోలు సహాయ వ్యవసాయ సంచలకులు ప్రభాకర్‌రావు మాట్లాడుతూ శనగ, కంది పంట లో ఎరువుల యాజమాన్యం మరియు సమగ్ర సస్యరక్షణ పద్ధతులు గురించి వివరించారు. కృషి విజ్ఞాన్ కేంద్రం, దర్శి శాస్త్రవేత్త వెంకటేశ్వరరెడ్డి మాట్లాడుతూ ప్రస్తుతం శనగ పంటలో శనగ పచ్చ పురుగు ఉధృతి ఎక్కువగా ఉన్నది కావున ఇమామేక్టిన్ బెంజోయేట్ 80గ్రాములు /ఎకరా లేదా ఆసిపేట్ 300గ్రాములు/ఎకరాలు, కోరాజేన్ 60 మిల్లీ /ఎకరా మార్చి మార్చి పిచికారి చేసిన యెడల వాటి ఉద్ఋతి తగ్గించవచ్చని చూసించారు. సహాయ వ్యవసాయ సంచాలకులు గిద్దలూరు వారు మాట్లాడుతూ రైతు భరోసా సిబ్బంది విధులను సరిగా నిర్వర్తించి రైతులకు అందుబాటులో ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో శిక్షణ నిపుణులు సుచరిత, స్వర్ణలత, నాలుగు మండలాల వ్యవసాయ అధికారులు, విత్తన ధ్రువీకరణ అధికారి మరియు రైతు భరోసా సిబ్బంది పాల్గొన్నారు.

మంత్రి రోజా చిరంజీవిని క్షమాపణ కోరాలి

మీడియా సమావేశంలో మాట్లాడుతున్న రావూరి బుజ్జి

విశాలాంధ్ర-ఒంగోలు : జబర్దస్త్ రోజా మెగాస్టార్ చిరంజీవిని క్షమాపణ కోరాలని చిరంజీవి అభిమానుల సంఘం నాయకులు రావూరి బుజ్జి డిమాండ్ చేశారు. స్థానిక గుంటూరు రోడ్ లోగల గుప్తాస్ బిల్డింగ్ నందు వైసిపి నాయకులు రావూరు బుజ్జి కార్యాలయం నందు చిరంజీవి అభిమాన సంఘం నాయకులు ఏర్పాటు చేసిన సమావేశంలో రావూరి బుజ్జి మాట్లాడుతూ రెండు రోజుల క్రితం జబర్దస్త్ రోజా తిరుపతిలో అన్నయ్య చిరంజీవిపై కొన్ని అనుచితమైన వ్యాఖ్యలు చేసింది. ఆమె చేసిన వ్యాఖ్యల్లో మెగాస్టార్ చిరంజీవి గురించి అనకూడని విధంగా నోరు జారింది.. అసమర్థుడని తన సొంత నియోజకవర్గంలోనే గెలవలేదని..మీ ముగ్గురు ప్రజలకు ఏమి చేశారని అని ప్రశ్నించింది? జబర్దస్త్ రోజాకి ఒంగోలు చిరంజీవి అభిమాన సంఘం తరఫున హెచ్చరిక చేస్తున్నాను. 2014లో పవన్ కళ్యాణ్ జనసేన పార్టీ ఏర్పాటు చేసిన దగ్గర నుండి జిల్లా మొత్తం తిరిగి ఒక నాయకత్వ బాధ్యత తీసుకొని 2019 ఎన్నికలు ముందు వరకు పార్టీ కోసం కష్ట పడి పనిచేసిన వారికి తగిన విలువ లభించకపోవడం వల్ల ....ఎన్నికలు ఇంకా ఐదు నెలలు ఉన్నాయనంగా.. ప్రకాశం జిల్లాలోని కొంతమంది చిరంజీవి అభిమానులు గాని జనసేనకి పని చేసిన వారు కానీ అందరం... బయటకు వచ్చేసి ఒక మంచి పార్టీని ఎన్నుకొని పనిచేద్దామని మేము ఆలోచించినప్పుడు.. ఆలోచనలో భాగంగా మాకు ఒంగోలులోని బాలినేని శ్రీనివాస రెడ్డి, మాగుంట శ్రీనివాసులరెడ్డి నాయకత్వంలో పనిచేద్దాం.. అనుకోని మేమందరం కలిసి వైసీపీలో చేరడం జరిగింది. ఆ రోజు నుండి ఈరోజు వరకు పార్టీలో మాకు వారు తగిన గుర్తింపు ఇస్తూనే వస్తున్నారు .. దానికి బదులుగా మేము ఆ పార్టీ కోసం చాలా కష్టపడుతున్నాం చిరంజీవి, మరియు వంగవీటి మోహన్ రంగా గారి కార్యక్రమాలు అంటే మేము వాళ్ళ నే ఆహ్వానిస్తాం.. ఎందుకంటే వాళ్లు కి కూడా చిరంజీవి అంటే అభిమానం కాబట్టి వారినాయకత్వంలో పనిచేయడం మాకు చాలా గర్వంగా ఉంది. కాబట్టి వారికి తగ్గట్టు మేము నడుచుకోవడం జరుగుతుంది అలాంటి వారు ఉన్న పార్టీలో నీలాంటి ఒక వ్యక్తి ఉండటం మాకు చాలా బాధ అనిపిస్తుంది. నిన్ను ఎన్నిసార్లు నగరి ప్రజలు వెలివేశారన్నారు.

ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్న మహాశక్తి చిరంజీవి

ఇండియాలో చాలామంది సినిమా యాక్టర్లు ఉన్నారు. చాలా పెద్ద హీరోలు ఉన్నారు. చిరంజీవి కంటే ఇంక గొప్ప హీరోలు వున్నారు. కానీ చిరంజీవి అందరికన్నా గొప్ప సేవలు చేశారన్నారు. నువ్వు ఎవరినైనా విమర్శించుకో అంతేగాని చిరంజీవి జోలికి వస్తే ఆయన అభిమానులుగా మేము ఊరుకోమని హెచ్చరిస్తున్నామన్నారు. మరో నాయకులు దాసరి పిచ్చయ్య మాట్లాడుతూ మాకు చిరంజీవి ఎలానో మా చిన్ననాటి నుండి రాజశేఖర్ రెడ్డి అన్న. .కూడా మాకు చాలా ఇష్టం. నీలాంటి ఒక వ్యక్తిని ఈరోజు ఎమ్మెల్యే చేసి మంత్రిని చేసిన జగన్మోహన్ రెడ్డికి మా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం. ఎందుకంటే జగన్మోహన్ రెడ్డి లేనిదే నీవు లేవు. నగరి ప్రజలు నిన్ను ఎన్నోసార్లు ఓడించారు.. కాబట్టి ఇంకొకసారి చిరంజీవి గురించి ఇలా మాట్లాడవద్దని కోరారు. ఇంక ఈ కార్యక్రమంలో ప్రబాస్ ఫ్యాన్స్ పట్టణ అధ్యక్షులు నాగరాజు,వేణు, ఖాజా, కృష్ణ, మురి, ఉదయ్, రాము,సాయి.రాజ, బండారు శ్రీను, ప్రవీణ్ పాల్గొన్నారు.

డ్రైనేజ్ సమస్యలపై స్పందించిన సర్పంచ్, మండల కో ఆప్షన్ మెంబర్

విశాలాంధ్ర-కంభం : కంభం పట్టణంలోని చిన్న మసీద్ పక్కన వీధిలో సైడ్ కాలువలు లేక మురికి నీరు రోడ్లపైన ప్రవహిస్తున్న సమస్యను కంభం సర్పంచ్ పల్నాటి బోడయ్య, కో ఆప్షన్ మెంబర్ సయ్యద్ సలీం దృష్టికి రావడంతో వెంటనే ఆ వీధిలో పర్యటించి వీధిలో ఉన్న సమస్యలను తెలుసుకొని ప్రధాన సమస్య అయినా డ్రైనేజ్ కాలువలను త్వరగా నిర్మిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పల్నాటి బోడయ్య, వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు మాజీ కో ఆప్షన్ మెంబర్ హుస్సేన్ భాష, షేక్.నబి సాహెబ్ (బాషు), కదం శ్రీనివాసరావు పాల్గొన్నారు.

నాగార్జున యూనివర్సిటీ ఖోఖో విజేత ఎంఎన్ఎం కళాశాల విద్యార్థులు

విశాలాంధ్ర-కనిగిరి : ఆచార్య నాగార్జున యూనివర్సిటీ మహిళా ఖోఖో విజేతలుగా కనిగిరి ఎంఎన్ఎం కళాశాల విద్యార్థులు గెలుపొందారు. ఈ నెల 5వ తేదీ నుంచి గుంటూరులోని ఆచార్య నాగార్జున యూనివర్సిటీ జరిగినవిశ్వ విద్యాలయ అంతర కళాశాల మహిళా ఖో ఖో పోటీల్లో కనిగిరి ఎంఎన్ఎం కాలేజీ వరసగా ఎడవసారి విజయం సాధించి మొదటి స్థానాన్ని కైవసం చేసుకున్నది. ప్రథమ స్థానాన్ని సాధించినందుకు వెండి కప్ బహుకరించారు. ఈ సందర్భంగా కళ్ళం హరినాద్‌రెడ్డి కుమారుడు కళ్ళం గ్రూప్ చైర్మన్ కల్లం మనోహర్‌రెడ్డి, విశ్వవిద్యాలయ ప్రొఫెసర్ డాక్టర్ జాన్సన్ క్యాష్ ప్రైజును గెలుసుకున్నారు. 9 మంది క్రీడాకారులు దక్షిణ భారత్ విశ్వవిద్యాలయం ఖోఖో పోటీలలో ఎంపికైనారు. ఈ సందర్భంగా క్రీడాకారులను మరియు పి.డి బి.కాశీ విశ్వనాథరెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ కరస్పాండె వై సుబ్బారావు, ప్రిన్సిపాల్ ఎం పాపిరెడ్డి అభినందించారు.

రోజుకు మూడుపూటల బయోమెట్రిక్

విశాలాంధ్ర-తర్లుపాడు : మండలంలోని సీతా నాగులవరం గ్రామ సచివాలయాన్ని డిఎల్‌డిఓ సాయికుమార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కార్యాలయంలో సచివాలయ సిబ్బందికి, వాలంటీర్లకు సాయికుమార్ ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశాన్ని పురస్కరించుకొని ఆయన మాట్లాడుతు సచివాలయ సిబ్బంది మరియు వాలంటీర్లు సమయపాలన పాటించి రోజుకు మూడు పూటల బయోమెట్రిక్ వేయాలన్నారు.

సచివాలయ ఉద్యోగుల సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర-కొమరోలు : గిద్దలూరు శాసనసభ సభ్యులు అన్నా రాంబాబు చేతుల మీదుగా గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగుల సంఘం (361/2020) జిల్లా నూతన సంవత్సర క్యాలెండర్‌ను సంఘ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీరామ అజయ్ కుమార్ ఆధ్వర్యంలో శనివారం ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అన్నా రాంబాబు మాట్లాడుతూ గ్రామ స్వరాజ్యం అనే నినాదంతో ఏ ప్రభుత్వము చేయలేని విధంగా గ్రామ వార్డు సచివాలయ వ్యవస్థ అని ఒక వ్యవస్థను తీసుకుని వచ్చి ఒకేసారి 1,34 వేల ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించిన ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. సంక్షేమ పథకాలు నేరుగా తమ ఇంటి వద్దకే అందేలా ఈ గ్రామ వార్డు సచివాలయ వ్యవస్థ కృషి చేస్తుందని ఇతర రాష్ట్రాల మన్ననలు కూడా పొందుతుందని ఆయన తెలిపారు. ఈ వ్యవస్థలో ఉన్న ప్రతి ఒక్కరు కూడా అంకితభావంతో పనిచేసే ప్రభుత్వానికి మంచి గుర్తింపు తీసుకురావాల్సిందిగా కోరారు. ఈ గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగుల సంఘ క్యాలెండర్‌ను నాచే ఆవిష్కరించినందుకు నాకు ఎంత సంతోషంగా ఉందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ సారి వెంకట నాయుడు, ఎంపీపీ కామూరు అమూల్య, మండల వైస్ ప్రెసిడెంట్ షేక్.మౌలాలి, ఎంపీటీసీ-1 సుభాని, ఎంపీటీసీ-3 తిరుపతి రాజు, జిల్లా జాయింట్ సెక్రెటరీ సూర్యతేజ, మండల నాయకులు దస్తగిరి, కారుణ్య, బడేమియా, సురేష్, జయలక్ష్మి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఉచిత శిక్షణను సద్వినియోగం చేసుకోండి

విశాలాంధ్ర-చీరాల : ఎలక్ట్రీషియన్ శిక్షణను నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని ట్రైనింగ్ ఇంచార్జి ఎంఎస్ కుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆంధ్రప్రదేశ్ స్టేట్ స్కిల్ డెవలప్మెంట్ మరియు ఎస్ఏసి సంయుక్త ఆధ్వర్యంలో స్థానిక మహిళా డిగ్రీ కళాశాలలో రెండు నెలల పాటు ఉచిత ఎలక్ట్రిషియన్ శిక్షణ ఇవ్వడం జరుగుతుందని,శిక్షణా కాలంలో స్టడీ మెటీరియల్ ఉచితంగా అందజేస్తామని అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. శిక్షణ ముగిసిన అనంతరం ఏపీఎస్ఎస్‌డీసీలో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామన్నారు. పూర్తి వివరాలకు చరవాణి 9052569098 నంబర్ను సంప్రదించాలని అన్నారు.

అవ్వ తాతలకు జగనన్నే పెద్దకొడుకు

విశాలాంధ్ర-వెలిగండ్ల : అవ్వ తాతలకు జగనన్నే పెద్ద కొడుకుని జిల్లా జడ్పిటిసి సంఘం అధ్యక్షులు వెలిగండ్ల జడ్పిటిసి గుంటక తిరుపతిరెడ్డి అన్నారు. శనివారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ రమణ మహాలక్ష్మి అధ్యక్షతన నూతనంగా మంజూరైన వృద్ధులకు, వితంతులు అక్క చెల్లెమ్మలకు పెన్షన్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ కుటుంబంలో కొడుకులు చూడకపోయినా చూచిన జగనన్న ఆ కుటుంబానికి పెద్దకొడుకుగా ఉంటూ ప్రతి అవ్వ దాతను ఆదుకునే లక్ష్యంతో నెలకు 2750 పెన్షన్ను ఈ నెల నుంచి ఇస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి రామణ తిరుపతిరెడ్డి, ఎంపీడీవో తాతపూడి సుకుమార్, నాగూర్ యాదవ్, జార్జ్ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షుడు దేవ సహాయం, మాజీ సింగిల్ అధ్యక్షులు పోల్లా సుబ్రమణ్యం, సర్పంచ్ తాతపూడి సురేష్ బాబు, శ్యామల కృష్ణారెడ్డి, బొబ్బ రమణారెడ్డి, ఎస్సీ సెల్ అధ్యక్షులు గోన జేమ్స్, బీసీ సెల్ అధ్యక్షులు యేలిక రమణయ్య ఎంపీటీసీ జనార్దన్‌రెడ్డి, సేవాదళ్ అధ్యక్షులు నల్లబోతుల చెన్న కృష్ణయ్య పాల్గొన్నారు.

పరిసరాల శుభ్రతను పాటించాలి

విశాలాంధ్ర-మద్రిపూడి : వ్యక్తిగత పరిశుభ్రలతో పాటు పరిసరాల శుభ్రతను కూడా పాటించాలని ఏఎన్ఎం కే నరసమ్మ మహిళలకు అవగాహన చేశారు.. శనివారం ఫ్రైడే డ్రైడే కార్యక్రమంలో భాగంగా మండలంలోని కూచిపూడి గ్రామంలో గ ృహాలకు వెళ్లి వృధాగా ఉన్న నీటితోట్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలు వై విజయ మాధవి రమ్య తదితరులు పాల్గొన్నారు.

'ఈ -క్రాఫ్' నమోదు చేయించాలి

విశాలాంధ్ర-మద్రిపూడి : రైతులు రబీ సీజన్లో సాగు చేసిన పంటలకు తప్పనిసరిగా ఈ క్రాపు నమోదు చేయించుకోవాలని వ్యవసాయ శాఖ అధికారి సిహెచ్ వెంకటేష్ మండల కేంద్రమైన గ్రామ రైతు భరోసా కేంద్రా పరిధిలోని రెవిన్యూ గ్రామాలలో రైతులు పొలాల్లో వేసిన పంట నమోదు కార్యక్రమాన్ని ఆయన శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. వ్యవసాయ అగ్రికల్చర్ అసిస్టెంట్లు ఏ విధంగా పనిచేస్తున్నారని విషయాన్ని పరిశీలించారు. ఈ కార్య క్రమంలో గ్రామ అగ్రికల్చర్ అసిస్టెంట్లు ఈ చిన్న బాబు, శివ, శంకర్‌రెడ్డి పాల్గొన్నారు.

మద్దిపాడు ప్రెస్‌క్లబ్ ప్రెసిడెంట్‌గా కె.అంజయ్య

విశాలాంధ్ర-మద్దిపాడు : ప్రెస్ క్లబ్ నూతన కమిటీని శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సీతారాంపురం యూనియన్ ఆఫీస్ ఎదురుగా ఉన్న ప్రెస్ క్లబ్ ఆఫీసులో సమావేశం నిర్వహించారు. మద్దిపాడు ప్రెస్ క్లబ్ ప్రెసిడెంట్‌గా ప్రజాశక్తి విలేఖరి కే.అంజయ్య, గౌరవ అధ్యక్షులుగా సూర్య విలేకరి కే.గురుబాబు, ఉపాధ్యక్షులుగా ఆంధ్రజ్యోతి విలేఖరి ఎం.విశ్వేశ్వరరావు, కార్యదర్శిగా సాక్షి విలేఖరి ఎస్ రఘురామిరెడ్డి, సహాయ కార్యదర్శిగా ప్రజాశక్తి గ్రోత్ సెంటర్ విలేకరి వడియాల వీరబాబు, ట్రెజరర్‌గా వార్తా విలేకరి దొరబాబు, ఎగ్జిక్యూటివ్ నెంబర్లుగా విశాలాంధ్ర విలేఖరి శేషారావు, ఆంధ్రప్రభ విలేకరి శంకర్రావు, ఆంధ్రభూమి విలేకరి శ్రీను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సమావేశానికి అన్ని పత్రికల విలేకరులు హాజరయ్యారు.